ప్రజాజ్యోతి
వరంగల్
ములుగు,మహబూబాబాద్, జనగామ, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ
శుక్రవారం 11-07-2025 పేజీలు : 6



4

## ఇందిరమ్మ ఇండ్లు రాలేదని పలు గ్రామ ప్రజల ఆందోళన

- ఎమ్మెల్యే పర్యటనను అడ్డగించిన గ్రామస్తులు

# తాటికల్లు కల్తీపై పోలీసుల నజర్





కమలాపూర్ జులై 10
ప్రజా జ్యోతి న్యూస్

ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడితే సహించేది లేదని కమలాపూర్ సిఐ హరికృష్ణ తెలిపారు.గురువారం హనుమకొండ జిల్లా కమలాపూర్, వంగపల్లి తాటి వనంలో తాటి కల్లు క్రయవిక్రయాలను పరిశీలించారు. తాటికల్లు క్రయవిక్రయాలు నియమ నిబంధనల ప్రకారం అమ్మాలని సూచించారు. ఎవరైనా ఎక్సైజ్ నిబంధనలను ఉల్లంఘించి తాటికల్లు కల్తీ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఎక్సైజ్ ఎస్ ఐ వెంకన్న ఆధ్వర్యంలో తాటికల్లు శాంపిల్ ల్యాబ్ లకు తరలించామని తెలిపారు. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడే ఏలాంటి చెడు పదార్థాలు కనిపించిన పోలీసులకు వెంటనే సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు.

- కల్తీ తాటికల్లు పై అధికారులకు అందుతున్న ఫిర్యాదులు..?
- కమలాపూర్,వంగపల్లి తాటి వనంలో ఆకస్మిక తనిఖీలు
- కల్తీ కల్లు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటాం: సిఐ హరికృష్ణ



3 లో..



## కాజీపేట ఆర్ఓబి పనులను పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

వివరాలు 6లో...



6 లో..

## పురపాలక సంఘం కార్యాలయంలో ఇందిరా మహిళా శక్తి సంబరాలు

## ఆయిల్ పామ్ సాగుతో అధిక లాభాలు



**మరిపెడ,జూలై10(ప్రజాజ్యోతి):**ఆయిల్ పాం సాగుతో రైతులకు అధిక లాభాలు వస్తాయని మరిపెడ మండల వ్యవసాయ అధికారి బి.వీరాసింగ్ తెలిపారు.గురువారం మరిపెడమండలంగుండె పూడిగ్రామ శివారుశ్రీ రామ్ శ్రీనివాసరావు,శ్రీరామ్ తారకం అనే రైతు వ్యవసాయ క్షేత్రంలో ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పెండ్లి రఘువీరారెడ్డి హాజరై ఆయిల్ పామ్ మొక్కలనునాటారు.ఈ సందర్భంగా పెండ్లి రఘువీరారెడ్డి మాట్లాడుతూ,ఆయిల్ పామ్ సాగు చేసే రైతులకు తెలంగాణ ప్రభుత్వం ప్రోత్సాహకాలు అందిస్తున్నదని తెలిపారు.మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ ఈ పంట సాగుతో 4-30 ఏండ్ల వరకు నిరంతర ఆదాయంపొందవచ్చన్నారు.చీడపీడలబెడద ఉండదన్నారు.వేరుశనగ,పెసర, మినుము తదితర అంతర పంటల ద్వారా ఆదాయం పొందవచ్చన్నారు. బ్యాంకుల ద్వారా రుణ సాయం అందుతుందన్నారు.ఆయిల్ పామ్ సాగుకు దాదాపు అన్ని రకాల నేలలు అనుకూలంగా ఉంటాయని తెలిపారు. రూ.20కి మొక్క లభిస్తుందని,ఎకరానికి సమాంతర, త్రిభుజాకార పద్ధతిలో నాటితో 57 మొక్కలు సరిపోతాయని చెప్పారు.ఎకరానికి మంచి ఆదాయం పొందవచ్చని,రైతులు సద్వినియోగం చేసుకోవాలని వివరించారు.శ్రీరామ్ శ్రీనివాసరావు మాట్లాడుతూ గతంలో ఎనిమిది ఎకరాల్లో ఆయిల్ ఫామ్ ఏర్పాటు చేశానని,ఇప్పుడు మరో 5 ఎకరాల్లో ఆయిల్ ఫామ్ మొక్కలు నాటుతున్నానని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోత్ రవి నాయక్,కుడితి వెంకట్ రెడ్డి,ఉప్పలయ్య,మాలోత్ భీకూ నాయక్,వంశీ,ఏఈవోలు సైదమ్మ,అరవింద్,శ్వేత,శృతి,ఆయిల్ ఫెడ్ ప్లాంటేషన్ మోటివేషన్ ఆఫీసర్ (పిఎంఓ) అఖిల్,జైన్ కంపెనీ ప్రతినిధి ఎల్లయ్య,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన కొయ్యడ పృధ్వి కుమార్



**రఘునాథపల్లి, జులై 10( ప్రజాజ్యోతి) :** రఘునాథపల్లి మండల కేంద్రంలోని చెందిన కడారి నరేష్ ప్రమాదవశాత్తు గతవారం యాక్సిడెంట్లో మరణించగా వారి కుటుంబానికి మండల కేంద్రానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొయ్యడ ప్రభాకర్ లక్ష్మి రెండవ తనయుడు కొయ్యడ పృధ్వి కుమార్ (ఎల్ ఎల్ బి)గురువారం కుటుంబ సభ్యులకు 50 కిలోల బియ్యాన్ని అందించి వారి కుటుంబ సభ్యులకు మనో ధైర్యాన్ని అందించాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో బిరు ప్రవీణ్,కడారి నాగేష్,కడారి వెంకటయ్య, కడారి ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

## గోదావరి వరదల పట్ల ప్రజల అప్రమత్తంగా ఉండాలి

### వెంకటాపురం ఎస్సై కొప్పుల తిరుపతిరావు



**వెంకటాపురం జులై 10 (ప్రజాజ్యోతి) :**విస్తృతంగా కురుస్తున్న వర్షాల వల్ల గోదావరి నది ప్రవాహ ఉధృతి క్రమంగా పెరుగుతున్న నేపథ్యంలో వెంకటాపురం మండల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని వెంకటాపురం ఎస్సై కొప్పుల తిరుపతిరావు అన్నారు.పెరుగుతున్న గోదావరి వరదల పట్ల గతంలో జరిగిన సంఘటనలు దృష్టిలో ఉంచుకొని పశువుల కాపరులు పశువులను గోదావరి వైపు తీసుకొని వెళ్ళరాదని,ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులపై,గోదావరిపై ఎవరు కూడా చేపల వేటకు వెళ్ళరాదని తెలిపారు.

# ఆయిల్ పామ్ సాగుతో అధిక ఆదాయం

**- వ్యవసాయాధికారి కావటి రామారావు**

**- ఒక ఎకరానికి లక్షకు పైగా ఆదాయం నెలనెలా స్థిరమైన ఆదాయం ఆయిల్ పామ్ తోనే సాధ్యం**



**గార్ల, జూలై 10(ప్రజా జ్యోతి):** రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న ఆయిల్ పామ్ మెగా ప్లాంటేషన్ కార్యక్రమంలో భాగం గా గార్ల మండలంలోని పోచారం గ్రామంలో కార్యక్రమానికి హాజరై పామాయిల్ మొక్కలు నాటారు గార్ల మండల వ్యవసాయ అధికారి కావటి రామారావు మాట్లాడుతూ పామాయిల్ పంట ద్వారా అధిక లాభాలు ఉన్నాయి అని అన్నారు. రైతులు పామాయిల్ పంటను అధిక సంఖ్యలో వేయాలని చెప్పారు.ముందు గా బోర్ల క్రింద ఆయిల్ పామ్, పండ్ల తోటలు, కూరగాయలు, పూలు, మల్బరీ, పలు రకాల ఉద్యాన పంటలు సాగు చేయాలి.మార్కెట్ లో డిమాండ్ ఉన్న పంటల సాగు ప్రత్యామ్నాయ పంటల సాగు చేయాలని గడప గడపకు ఆయిల్ పామ్ సాగు ఒక ఎకరానికి పామాయిల్ గెలల దిగుబడి పది టన్నులు ఒక ఎకరానికి లక్షకు పైగా ఆదాయం- నెలనెలా స్థిరమైన ఆదాయం- ఆయిల్ పామ్ తోనే సాధ్యం అని చెప్పారు. మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా 200 వందల ఎకరాలలో అన్ని మండలాలలో ఆయిల్ పామ్ మొక్కలు నాటి ఆయిల్ పామ్ మెగా ప్లాంటేషన్ మేళా కార్యక్రమం ను నిర్వహించినట్లు తెలిపారు.ఆయిల్ పామ్ సాగు యొక్క ప్రాముఖ్యత ను వివరించారు.ఆయిల్ పామ్ ఎకరానికి నూనె రూపంలో రెండువేల కిలోలుదిగుబడివస్తుంది. సంప్రదాయ నూనె గింజల పంటల ద్వారా ఎకరానికి 250 కిలోల నూనె రూపంలో దిగుబడి వస్తుంది.ప్రతి మనిషి రోజుకి ఆహారంలో వంట నూనెను 25 గ్రాములు ఉపయోగిస్తారు. అలా సాలీనా ఒక మనిషికి 10 నుండి 12 కేజీల వంటనూనె అవసరం.దేశీయంగా ఉత్పత్తి డిమాండుకు తగ్గట్టు లేదు కనుక, విదేశాల నుంచి వంట నూనెను ప్రభుత్వం లక్ష కోట్ల రూపాయల విదేశీ మారక ద్రవ్యాన్ని ఖర్చు చేసి ప్రతి ఏటా దిగుమతి చేసుకుంటుంది. కనుక వంట నూనెల ఉత్పత్తి పెంచే క్రమంలో ఆయిల్ పామ్ సాగును ప్రభుత్వం చేపట్టి పలు రాయితీలను ఎకరానికి మొక్కలపై, బిందు సేద్యంపై, అంతర పంటల సాగుపై, యాజమాన్యానికి రూ.50,000/- రూపాయలు రాయితీ ప్రోత్సాహాలు అందిస్తుంది.వరి మొదలైన పంటల వలన ఇబ్బందులుఅకాల వర్షాలు, గాలులు, వడగళ్లు వలన వరి పంటలకు నష్టం జరిగే అవకాశం ఉంది.మార్కెట్ లో వరి ఉత్పత్తులు ఎక్కువగా ఉన్నవి.వరి, పత్తి. పత్తి, మిరప పంటల సాగుకు విత్తిన దగ్గర నుండి కూలీల ఖర్చు ఎక్కువ.అలాగే బస్తాల బస్తాలు రసాయన ఎరువులు, కలుపు మందులు మరియు పురుగు మందులు ఎక్కువగా వాడతారు.ఆయిల్ పామ్ పంట వలన లాభాలుప్రభుత్వానికి లక్ష కోట్ల రూపాయల విదేశీ మారక ద్రవ్యం ఖర్చు తగ్గును. ఆయిల్ పామ్ పంటకు అకాల వర్షాలు, గాలులు, వడగళ్లు వలన ఎలాంటి నష్టం జరగదు.ఈ పంటకు చీడపీడల బెడద చాలతక్కువ. కోతులు, కుక్కలు మరియు దొంగల బెడద లేదు. రవాణా, మార్కెట్, ప్రాసెసింగ్ సౌకర్యాలు మరియు గిట్టుబాటు ధర కలిగిన పంట.ఆయిల్ పామ్ తోటలను 5 ఎకరాలకు భార్య, భర్తలు కలిసి చూసుకోవచ్చు. కూలీలు అవసరం లేదు. పురుగు మందులు, ఎరువులు వాడకం చాలా తక్కువ గా ఉంటుంది అని చెప్పారు ఈ కార్యక్రమములో వ్యవసాయ విస్తరణ అధికారి పూజిత , తెలంగాణ ఆయిల్ ఫెడ్ అధికారి జి.చంద్ర ప్రకాష్ మరియూ రైతులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన సదస్సు



**టేకుమట్ల జులై 10 ప్రజాజ్యోతి న్యూస్:** మండల కేంద్రంలో తెలంగాణ ఆర్ఎంపి %డ% పిఎంపి వెల్ఫేర్ అసోసియేషన్ మండల కమిటీ సర్వసభ్య సమావేశం మండల అధ్యక్షులు భాస్కర్ అధ్యక్షతన జరిగింది,ఈ కార్యక్రమంలో భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు కత్తి సంపత్ హాజరై మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో వర్ష కాలం వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పిస్తూ, అప్రమత్తంగా ఉండాలని పరిమితికి మించి వైద్యం చేయరాదని ఫస్ట్ ఎయిడ్ చికిత్స చేసి ప్రభుత్వఆసుపత్రులకు పంపించాలనిసూచించారు,గతంలో డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆర్ఎంపీ లకు శిక్షణ ఇచ్చి సర్టిఫికెట్ జారీ చేసిఉపాధికల్పిస్తామన్న జీవోను రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టిలో ఉందనిగ్రామీణప్రాంతంలో ఉన్న వైద్యులకు గుర్తింపు తో పాటు ఉపాధి కల్పించాలనె, ఆలోచనలో ఉన్నారనిభూపాలపల్లిఎమ్మెల్యేగండ్రసత్యనారాయణరావుఅన్నారని తెలిపారు.ప్రజలకుఅందుబాటులో ఉంటూ ప్రధమ చికిత్సఅందించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్.ఎం.పి%డ%పిఎంపి జిల్లా,మండల వైద్యులు గొల్లెపెల్లి సంతోష్,కోతుల రవీందర్,మ్యాదరి నరేష్, పెంట రంజిత్, మాచర్ల ఓదెలు,సోమ రమేష్,నరేంద్రచారి, ఎండి మక్బుల్, రవీంద్రరావు,శ్రీనివాస్, పాల్గొన్నారు.

# ప్రైవేటు పాఠశాలల్లో అధిక ఫీజులను నియంత్రించాలి




**వెంకటాపురం జులై 10 (ప్రజాజ్యోతి) :** విద్య హక్కు చట్టం నిబంధనలు పాటించని ప్రైవేట్ పాఠశాల లైసెన్స్ లను రద్దు చేయాలని గోండ్వానా సంక్షేమ పరిషత్ సంఘం నాయకులు అన్నారు.బుధవారం వెంకటాపురం మండల విద్యాశాఖ అధికారి జి.వి.వి సత్యనారాయణకు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందించారు.ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి,జిల్లా అధ్యక్షుడు పూనెం ప్రతాప్ మాట్లాడుతూ..విద్యాహక్కు చట్టాన్ని పూర్తిగా అమలు చేయకపోవడంతో ప్రైవేట్ స్కూలు యాజమాన్యాలు మితిమీరిన ఫీజులు వసూళ్ళు చేస్తున్నారని ఆరోపించారు.అధిక ఫీజులను అరికట్టి స్కూల్లో యూనిఫామ్స్,బుక్స్ అత్యధిక ధరలకు అమ్మకుండా చూడాలన్నారు.ప్రైవేట్ స్కూళ్లలో సరైన వసతులు లేవని,ఈ విషయంలో ఎంఈఓ,డిఈఓ పూర్తి పర్యవేక్షణ చేసి విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని డిమాండ్ చేశారు.విద్య హక్కు చట్టం నిబంధనలు పాటించని ప్రైవేట్ పాఠశాల లైసెన్స్ లను రద్దు చేయాలని కోరారు.ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ప్రభుత్వమే ఉచిత బస్ సౌకర్యం కల్పించాలని,ప్రభుత్వ నాకొళ్లను కాపాడుకోవాల్సిన బాధ్యత ఈ రాష్ట్ర ప్రభుత్వం పైన ఉందని గుర్తు చేశారు.విద్యార్థులకు ఇదంతా చేయాలంటే రాష్ట్రంలో వెంటనే విద్యాశాఖ మంత్రిని నియమించి విద్యార్థులకు న్యాయం చేయాలని అన్నారు.

# ఇసుక లారీలకు పార్కింగ్ ప్రదేశాలు ఏర్పాటు చేసుకోవాలి

**- రోడ్లపై ఇసుక లారీలు నిలిపితే కఠిన చర్యలు**



**వెంకటాపురం,జులై 10 (ప్రజాజ్యోతి) :** ఇసుక లారీల వల్ల సామాన్య ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఇసుక క్వారీల నిర్వహకులు అప్రమత్తంగా ఉండాలని ఏటూరునాగారం ఏఎస్పీ అన్నారు.గురువారం ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని యాకన్న గూడెం బ్రిడ్జి వద్ద ఇసుక లారీల వలన ట్రాఫిక్ జామ్ అయిందనే సమాచారం మేరకు వెంకటాపురం ఎస్సై వెళ్లి ట్రాఫిక్ జామ్ ని క్లియర్ చేయడం జరిగింది.అదేవిధంగా ఇసుక క్వారీ నిర్వాహకులు,సొసైటీ సభ్యులు పార్కింగ్ ప్రదేశాలు ఏర్పాటు చేసుకోవాలి.అదేవిధంగా మద్యం సేవించి వాహనాలు నడపరాదని,అతివేగంగా ఇసుక లారీలను నడిపితే కఠిన చర్యలు తప్పవని ఎటునాగారం ఏఎస్పీ హెచ్చరించడం జరిగింది.

## మారుపల్లి రామ్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ మంత్రి

**ఎర్రబెల్లి దయాకర్ రావు**



**రాయపర్తి జూలై 10 ప్రజా జ్యోతిః** బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మారుపెల్లి రామిరెడ్డి తండ్రి గోపాల్ రెడ్డి ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబాన్ని గురువారం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పరామర్శించి, ఆయన చిత్రపటానికి ఘనంగా నివాళులు అర్పించి మనోధైర్యాన్ని కల్పించి వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని అందించారు.ఈ కార్యక్రమంలో ఆయన వెంట మాజీ జడ్పిటిసి రంగు కుమార్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి పూస మధు, సంతోష్ గౌడ్, నాగపురి సోమయ్య, శ్రీనివాస్ రెడ్డి, మండల పార్టీ నాయకులు, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# తాటి కల్లు కల్తీ పై పోలీసుల నజర్

**కల్తీ తాటికల్లు పై అధికారులకు అందుతున్న ఫిర్యాదులు.కమలాపూర్-,వంగపల్లి తాటి వనంలో ఆకస్మిక తనిఖీలు**

**కల్తీ కల్లు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటాం: సిఐ హరికృష్ణ**



**కమలాపూర్ జులై 10 ప్రజా జ్యోతి న్యూస్ :** ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడితే సహించేది లేదని కమలాపూర్ సిఐ హరికృష్ణ తెలిపారు.గురువారం హనుమకొండ జిల్లా కమలాపూర్, వంగపల్లి తాటి వనంలో తాటి కల్లు క్రయవిక్రయాలను పరిశీలించారు. తాటికల్లు క్రయవిక్రయాలు నియమ నిబంధనల ప్రకారం అమ్మాలని సూచించారు. ఎవరైనా ఎక్సైజ్ నిబంధనలను ఉల్లంఘించి తాటికల్లు కల్తీ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఎక్సైజ్ ఎస్ ఐ వెంకన్న ఆధ్వర్యంలో తాటికల్లు శాంపిల్ ల్యాబ్ లకు తరలించామని తెలిపారు. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడే ఏలాంటి చెడు పదార్థాలు కనిపించిన పోలీసులకు వెంటనే సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు. **కల్తీ తాటికల్లు పై అధికారులకు ఫిర్యాదు.**ః హనుమకొండ, పరకాల, హుజురాబాద్ పట్టణ ప్రజలకు కమలాపూర్ తాటికల్లు కేరాఫ్ అడ్రస్ గా నిలిచింది. అంబాల, శనిగరం, కన్నూరు, కమలాపూర్, గూడూర్ తాటికల్లుకు భలే గిరాకీ పెరిగింది. ఇక్కడి వాతావరణం అనుకూలించడంతో పెద్ద ఎత్తున గౌడన్నలు కల్లుగీత వృత్తిపై జీవనం సాగిస్తున్నారు. అయితే ఇందులో లాభార్జనే ధ్యేయంగా కొంతమంది వక్ర బుద్ధిని ప్రదర్శిస్తున్నారని తెలిసింది. తాటికల్లులో చెక్కెర,నీరు, ఇతర రసాయన పదార్థాలను కలిపి తాటికల్లు ప్రియులకు పోస్తున్నట్లు పలు ఆరోపణలు వస్తున్నాయి. దీంతో తాటికల్లు ప్రియులు ఎక్సైజ్ శాఖ అధికారులకు ఫిర్యాదు చేసినట్లు విశ్వసనీయ సమాచారం. రంగంలోకి దిగిన కమలాపూర్ సిఐ హరికృష్ణ నేతృత్వంలో, ఎక్సైజ్ ఎస్సై వెంకన్న ఆధ్వర్యంలో గురువారం కమలాపూర్ మండలంలోని పలు గ్రామాల్లో తాటికల్లు మండువలపై పోలీసులు ఆకస్మిక తనిఖీ చేశారు. శాంపిల్స్ సేకరించారు అయితే ఎక్సైజ్ శాఖ అధికారులు ఈ విషయాన్ని సీరియస్ గా తీసుకొని నెలలో రెండు మూడు సార్లు తనిఖీలు నిర్వహిస్తే నాణ్యమైన తాటికల్లు ప్రజలకు అందుతుందని పలువురు విజ్ఞప్తులు చేస్తున్నారు. లాభార్జనే ధ్యేయంగా వ్యవహరిస్తూ విలువలను కోల్పోయి కల్తీ తాటికల్లు విక్రయిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు అధికారులను విజ్ఞప్తి చేస్తున్నారు.

## విద్యా సామాగ్రి పంపిణీ



**వెంకటాపురం జూలై 10 (ప్రజాజ్యోతి) :** ములుగు జిల్లా వెంకటాపురం మండలంలో గ్రేస్ సర్వీస్ సొసైటీ స్వచ్ఛంద సేవాసంస్థఖమ్మంఆధ్వర్యంలోమండలంలోనిజెల్లకాలనీ,టేకులబోరు,మంగవాయి,ముకునూరుపాలెం,రామచంద్రపురం,మొర్రవానిగూడెం,ఆలూబాక,బర్రెబొంద,ఎదిర గ్రామాలలోనీ జి.యస్.యస్ చైల్డ్ కేర్ సెంటర్ లో సుమారు 800 మంది నిరు పేద విద్యార్థిని,విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్,నోట్ పుస్తకాలు,పలకలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి వచ్చిన ఉపాధ్యాయులు దిలీప్ మాట్లాడుతూ..నిరుపేద విద్యార్థిని,విద్యార్థులకు విద్యా సామాగ్రిని పంపిణీ చేయడం చాలా సంతోషకరమని,ఇటువంటి సహాయాన్ని అందిస్తున్నటువంటి గ్రేస్ సర్వీస్ సొసైటీ స్వచ్ఛంద సేవా సంస్థకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.మారుమూల గిరిజన గ్రామాలలో పేద పిల్లలకు సహాయం చేయడానికి ఇటువంటి స్వచ్ఛంద సేవా సంస్థలు ముందుకు రావడం చాలా అభినందనీయమనీ,సంస్థ నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థ సిబ్బంది మురళీకృష్ణారెడ్డి,సతిష్ పాఠశాల ప్రాధానోపాధ్యాయులు,జి.యస్.యస్ చైల్డ్ కేర్ సెంటర్ సిబ్బంది ముర్రం రాజేష్,ముర్రం రజిని,పున్నాం ఆంజనేయులు,జయ రాజు,పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## గురు పూర్ణిమ వేడుకలు



**చిట్యాల( ప్రజా జ్యోతి ) జూన్ 10ః** మండలంలోని ఏలేటి రామయ్య పల్లి 4 వ అంగన్వాడీ కేంద్రంలో గురు పూర్ణిమ వేడుకలను జయప్రద సూపర్వైజర్ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుతున్నారు. గురువులు జ్ఞానాన్ని పెంపొదిస్తూ జీవన మార్గాన్ని చూపిస్తూ అంధకారాన్ని దూరం చేసి సరైన మార్గంలో ఎదగడానికి గురువులు కృషి చేస్తారని అన్నారు. అనంతరం గురుభక్తిగా అంగన్వాడీ టీచర్స్ భాగ్యలక్ష్మి జ్యోతి ప్రతిభ,ఆయాలు పద్మ కోమలకు సూపర్వైజర్ జయప్రద శాలువాలతో సత్కరించి సన్మానించారు. ఇద్దరు పిల్లలకు అక్షరాభ్యాసం చేయించి గురువులచే దీవెనలు అందించారు. ఈ కార్యక్రమంలో మహిళలు పాల్గొన్నారు.

## నూతన అధ్యక్షుడిని కలిసిన బుర్ర వెంకటేష్ గౌడ్



**చిట్యాల( ప్రజా జ్యోతి) జూలై 10ః** భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా నూతనంగా నియమితులైన నరపరాజు  రామచంద్ర రావు ను గురువారం హైదరాబాదులోని తన నివాసంలో మండల అధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్ ఇతర బిజెపి నాయకులతో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పవిత్యం సంబంధించి శాలువాతో ఘనంగా సత్కరించారు. గ్రామస్థాయి నుండి భారతీయ జనతా పార్టీ అధికారంలోకి తీసుకురావడానికి కృషి చేయాలని నూతన రాష్ట్ర అధ్యక్షులు నడపరాజు రామచంద్రరావు సూచించినట్లు వెంకటేష్ గౌడ్ తెలిపారు.

## క్రీడారంగా అభివృద్ధికి 25 వేల విరాళము ఎంతో ఉపయోగపడుతుంది

**రఘునాథపల్లి, జులై 10( ప్రజాజ్యోతి):**
రఘునాథపల్లి మండలంలోని జెడ్పిహెచ్ఎస్ ఆశ్వరావు పల్లి పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల క్రీడా అభివృద్ధి కోసం స్థానిక ప్రముఖులు, న్యాయవాది పొట్లపల్లి వరప్రసాద్ రావు రూ. 25,000/- విరాళంగా అందించారు. ఈ నిధులను విద్యార్థులక్రీడాయూనిఫార్మ్‌లుకొనుగోలుకుఉపయోగించనున్నారు .ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి. శోభన్ బాబు మాట్లాడుతూ,సామాజిక బాధ్యతతో ముందుకు వచ్చే ప్రతి ఒక్కరూ విద్యార్థుల భవిష్యత్ నిర్మాణంలో భాగస్వాములు పొట్లపల్లి వరప్రసాద్ రావు మా పాఠశాల విద్యార్థుల క్రీడా అభివృద్ధి కోసం ఇచ్చిన రూ. 25,000/- విరాళం ఎంతో విలువైనది. ఈ సహకారం విద్యార్థులలో స్ఫూర్తిని కలిగించడమే కాక, సమాజానికి మంచి పౌరులుగా ఎదగటానికి దోహదపడుతుంది. ఇలాంటి విరాళాలు మా పాఠశాల



విద్యార్థులలో స్ఫూర్తిని నింపుతాయి. క్రీడా రంగంలో అభివృద్ధికి ఇది ఎంతో ఉపయోగపడుతుంది. వరప్రసాద్ రావుకు పాఠశాల తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాము. అని పేర్కొన్నారు. అధ్యాపకులు, విద్యార్థులు, గ్రామస్థులు ఈ కార్యక్రమంలో పాల్గొని న్యాయవాది కి కృతజ్ఞతాభివందనలు తెలియపరిచారు.

## కేశవాపురంలో శంకరమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించి నిత్యావసరాలు అందజేత

**ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి**

**రాయపర్తి జూలై 10 ప్రజా జ్యోతి:**
మండలంలోని కేశవాపురం గ్రామంలో ఇటీవల అనారోగ్య కారణంతో మృతి చెందిన శంకరమ్మ కుటుంబ సభ్యులనురాష్ట్ర మాజీ మంత్రిఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు గురువారంవరంగల్ జిల్లా రాయపర్తి మండలం కేశవపురం గ్రామంలోనిరుపేద కుటుంబనికి చెందిన పెందుర్తి శంకరమ్మా ఇటీవల మరణించగా, గురువారం వారి కుటుంబ సభ్యులను ఎస్సార్ ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి పరామర్శించి, మనోధైర్యాన్ని కల్పించి ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50 కేజీల బియ్యం, ఆయిల్ క్యాన్ ను సహాయం చేసినఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి. ఈ సహాయంను వారి కుటుంబ సభ్యులకు అందించిన



బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ములుగురి పున్నమయ్య మరియు గ్రామ పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లు రాలేదని పలు గ్రామ ప్రజల ఆందోళన

**-ఎమ్మెల్యే పర్యటనను అడ్డగించిన గ్రామస్తులు.**

**బయ్యారం, జులై 10. ప్రజా జ్యోతి:**
మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలంలో అభివృద్ధి పనులకు గాను ప్రజా పాలనలో భాగంగా ఇల్లెందు నియోజకవర్గ ఎమ్మెల్యే కోరం కనకయ్య మండలంలో పర్యటనలో భాగంగా గురువారం చొక్ల తండ,వెంకట్రాంపురం,తీత్రీ తండా గ్రామ ప్రజలు మా గ్రామానికి ఇందిరమ్మ ఇండ్లు ఎందుకు కేటాయించలేదని,అర్హులైన వారు ఉన్నా కానీ పక్షపాత ధోరణి ఎందుకు చూపిస్తున్నారని, అర్హులైన వారు ఇండ్లు లేని నిరుపేదలకు ఎందుకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వలేదని, ఎమ్మెల్యే,మండల నాయకుల ఎదుట స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు. విషయం తెలుసుకున్న స్థానిక పోలీసులు ఎస్ఐ తిరుపతి తమ సిబ్బంది తో ఆందోళనకారులను సముదాయించి అక్కడ



నుండి పంపించారు. ఈ కార్యక్రమంలో తాహశీల్దార్ నాగరాజు,ఎంపీడీవో విజయలక్ష్మి,సిఐ రవికుమార్,ఇందిరమ్మ ఇళ్ల హౌసింగ్ సిబ్బంది నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్ పామ్ మొక్కలు నాటిన ఎమ్మెల్యే

**బయ్యారం,జులై 10. ప్రజా జ్యోతి:**
ఉద్యాన,పట్టు పరిశ్రమ తెలంగాణ రాష్ట్ర నూనెగింజల ఉత్పత్తిదారుల సహకార సమాఖ్య లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో గురువారం బయ్యారం మండలంలోని ఉప్పలపాడు గ్రామపంచాయతీలో గొల్లగూడెం గ్రామం వద్ద మెగా ఆయిల్ పామ్ ప్లాంటేషన్ కార్యక్రమం నిర్వహించారు. అందులో భాగంగా ఆయిల్ పామ్ మొక్కలు నాటడానికి ముఖ్య అతిథులుగా ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, సొసైటీ ఛైర్మెన్ మూల మధుకర్ రెడ్డి,సొసైటీ డైరెక్టర్ గాదుల కేతమల్లు,ఎస్ఐ తిరుపతి,మాజీ సర్పంచ్ రాజు,వ్యవసాయ అధికారి రాంజీ,ఏఈఓ అఖిల్,ఆయిల్ ఫిల్డ్ మానిటరింగ్ ఆఫీసర్ కర్నాకర్ ఫినాలెక్స్ ఎఫ్ఓ కోడి అరుణ్ ,ప్రజా ప్రతినిధులు, రైతులు, పెద్ద ఎత్తున తరలివచ్చి మెగా ఆయిల్ ఫామ్ ప్లాంటేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అనంతరం ఆయిల్ పామ్ పంట లాభాల గురించి,



ప్రభుత్వం ఇస్తున్న సబ్సిడీ గురించి ఎమ్మెల్యే గ్రామస్తులకు వివరించారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ విజయానికి కృషి చేయాలి

**మాజీ ఎంపీపీ జీనుగూర్ అని మీ రెడ్డి**



**రాయపర్తి జూలై 10 ప్రజా జ్యోతి:**
రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో టిఆర్ఎస్ కార్యకర్తలుసమన్వయంతో కలిసి పనిచేసి పార్టీ విజయానికి కృషి చేయాలని మాజీ ఎంపీపీ అనిమి రెడ్డి అన్నారు. గురువారం రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు గురువారంవరంగల్ జిల్లా రాయపర్తి మండలం పోతిరెడ్డిపల్లి , కిష్ట పురం , వాంకుడోత్ తండ గ్రామలలో గురువారం రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ కొరకు సన్నాహక సమావేశాలు ఏర్పాటు చేసిన బీ ఆర్ ఎస్ పార్టీ గ్రామ కమిటీ నాయకులు. ఈ సన్నాహక సమావేశం గ్రామ పార్టీ అధ్యక్షులు మందపురి సతీష్, వాంకుడోత్ గోపి, గట్టు నరసింహాచార్యులు అధ్యక్షతన ఏర్పాటు చేయగాఈ కార్యక్రమం లో మండల పార్టీ నాయకులు మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థలలో బీఆర్ఎస్ పార్టీ గెలుపు దిశగా అందరు కలిసి పనిచేయాలి అని పిలుపు ఇచ్చినరాయపర్తి బీఆర్ఎస్ మండల మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్,మండల పార్టీ ప్రధాన కార్ధర్శి పూస మధు, మాజీ సర్పంచులు వాంకుడోతు సర్జన్ , నవీన్ మండల పార్టీ నాయకులు సంకినేని ఎల్లస్వామి, చిలువేరు సాయి గౌడ్స్థానిక నాయకులు అయిన పార్టీ ముఖ్య నాయకులు చెంగేల ఇందిర, చెంగేల అశోక్, మందపురి ఉప్పలయ్య, మందపురి రాజ్, పల్లె రాజు, బానోత్ మోహన్, లకావత్ బాలాజీ, బానోత్ హుస్సేన్, మున్నూరు హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య


**మహాముత్తారం,జూలై 10.** ప్రజాజ్యోతి:మహాముత్తారం ప్రాథమిక



పాఠశాల విద్యార్తుల కోసం బెంచీలను కుర్చీలను ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబు అందించారు. పాఠశాలలోని ఆధునీకరించబడిన తరగతి గదులను మహాముత్తారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు చేరి ప్రభాకర్ అధ్యక్షతన తాహసిల్దార్ దండు శ్రీనివాస్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాస రావు, మండల విద్యాధికారి మందల రవీందర్ రెడ్డి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల అవసరాలను గుర్తించిన ప్రభుత్వం ఐటి మంత్రి శ్రీధర్ బాబు చొరవతో మన ప్రాంత విద్యార్థులకు బెంచీలు అందించడం చాలా చాలా సంతోషకరమని కొనియాడారు. ఇచ్చిన బెంచీలు కుర్చీలు చదువుకునే వారికి నాణ్యతతో కూడి, అనుకూలంగా ఉండి చదువుకోవడానికి రాత పనులు చేసుకోవడానికి చాలా ఉపయోగకరంగా ఉంటున్నాయని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో ప్రైవేటు పాఠశాలల కంటే దీటుగా అన్ని సౌకర్యాలు ఉన్నాయని, ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థులు చదువుకునేటువంటి సకల సౌకర్యాలు కల్పించడం జరిగిందని తెలిపారు. చాలా మంది ప్రభుత్వ పాఠశాలలోనే చదివి గొప్ప గొప్ప ప్రయోజకులయ్యారని గుర్తు చేశారు. అందుకే ప్రతి తలిదండ్రులు తమ పిల్లల భవిష్యత్తును దృష్టిలో పెంచుకొని తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలలోనే చేర్చాలని సూచించారు. ఇక్కడ అనుభవికులైన ఉపాధ్యాయులు ద్వారా నాణ్యతతో కూడిన చదువును అందించగలుగుతారని తెలిపారు. ఈఅవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాలి కోరారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు జాటోత్ రామ్ సింగ్ అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ శైలజ పాఠశాల ఉపాధ్యాయులు. కవిత, అపర్ణ, శారద, అనిల్ మండల విద్యా వనరుల కేంద్రం క్లస్టర్ వనరుల సిబ్బంది పాల్గొన్నారు.

# "లూయిస్ మండే డాగురె" సేవలు మరువలేనివి

### ఫొటో, వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ మండల అధ్యక్షుడు దామెర ప్రవీణ్




**దామెర, జూలై 10 (ప్రజాజ్యోతి)::** ఫొటో, వీడియో గ్రఫీ పితామహుడు లూయిస్ మండే డాగురె 174వ వర్ధంతి కార్యక్రమాన్ని దామెర మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఫొటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ దామెర మండల అధ్యక్షుడు దామెర ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో లూయిస్ మండే డాగురె చిత్ర పటం ఏర్పాటు చేసి, పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా దామెర ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ.. ఫొటో, వీడియో రంగానికి లూయిస్ మండే డాగురె చేసిన సేవలు మరువలేనివని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో దామెర మండల పరిధిలోని ఫొటో అండ్ వీడియో గ్రాఫర్స్ పాల్గొన్నారు.

# సమ్మెను విజయవంతం చేసిన కార్మికులకు అభినందనలు

### భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు కొండ ఉప్పలయ్య



**మరిపెడ,జూలై10(ప్రజాజ్యోతి) :** కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సార్వత్రిక సమ్మె లో పాల్గొని విజయవంతం చేసిన భవన నిర్మాణ కార్మికులకు,ప్రభుత్వ ఉద్యోగ కార్మిక సంఘాలకు అభినందనలని భవన నిర్మాణ కార్మిక సంఘం (సిఐటియు)జిల్లా అధ్యక్షులు కొండ ఉప్పలయ్య అన్నారు.గురువారం మండల కేంద్రంలోని ఆయన మాట్లాడుతూ29 కార్మిక చట్టాలను రద్దు చేస్తూ వాటి స్థానంలో 4 లేబర్ కోడ్స్ తీసుకురావడం దుర్మార్గమైన చర్య అన్నారు.ఎనిమిది గంటల పని దినాన్ని 12 గంటలు పొడిగిస్తూ 282 జీవో తీసుకురావడం కార్మికుల హక్కులను కాలరాయటమేనని అన్నారు.

జులై 9న సార్వత్రిక సమ్మెలో పాల్గొని విజయవంతం చేసిన కార్మిక సోదరులందరికీ హృదయపూర్వక కృతజ్ఞత అభినందనలు తెలిపారు.

# రఘునాథపల్లి మండలం నిడిగొండ గ్రామంలో ఉదయం చైన్స్ స్నాచింగ్

**రఘునాథపల్లి, జూన్ 10( ప్రజాజ్యోతి):**
రఘునాథపల్లి మండలం నిడిగొండ గ్రామంలో చైన్ స్నాచింగ్ ఉదయము కలకలం సృష్టించింది. జాతీయ రహదారి పక్కనే ఉన్న నిడిగొండ గ్రామానికి చెందిన పెద్దగోని సుజాత అనే మహిళ ఇంటి ముందు వాకిలి ఓడుస్తుండగా ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు బైక్ పై వచ్చి మెడలోని రెండు తులాల బంగారు గొలుసులు అపహరించారు.

బాధితురాలు ఫిర్యాదు మేరకు సంఘటన స్థలానికి రూరల్ సీఐ ఎడబెల్లి శ్రీనివాస్ రెడ్డి, ఎస్సై నరేష్ యాదవ్ దర్యాప్తు చేస్తున్నారు చేస్తున్నారు.

# గణపురం సాయిబాబా ఆలయంలో గురుపౌర్ణమి వేడుకలు..

**గణపురం ప్రజాజ్యోతి జూలై 10:**
గురువారం గురుపౌర్ణమి పర్వదినం సందర్భంగా భూపాలపల్లి నియోజకవర్గం గణపురం మండల కేంద్రంలోని సాయిబాబా ఆలయంలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు గారు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. ఎలాంటి లాభాపేక్ష, ఏది ఆశించకుండా గురువు తన శిష్యుడికి విద్యను నేర్పిస్తారు. దాంతో శిష్యుడు తన సర్వస్వం గురువుకే అంకితం చేస్తాడని అన్నారు. ఇదీ గురు శిష్యుల సంబంధం, ఏ రకమైన పేగుబంధం లేని పరమాత్మ సంబంధమని పేర్కొన్నారు. గురువులను ప్రతి విద్యార్థి గౌరవించుకునేందుకుకృషిచేయాలని, అప్పుడే సంస్కారవంతమైన



విద్య లభిస్తుందన్నారు. విద్యార్థులు గురువు బాటలో నడిస్తే భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలను అందుకునేందుకు వీలుంటుందని తెలిపారు.

# విధులకు హాజరుకాని పరకాల ఎంఈఓ...

## రెగ్యులర్ ఎంఈఓను నియమించాలి

### ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ధర్నా




**పరకాల, జూలై 10, (ప్రజా జ్యోతి):**
విధులకు హాజరు కాకుండా ప్రైవేట్ కార్పొరేటు విద్య సంస్థలకు కొమ్ముకాస్తూన్న పరకాల మండల విద్యాశాఖ అధికారి ఎంఈఓ రమాదేవిని వెంటనే సస్పెండ్ చేయాలని ఎస్ఎఫ్ఐ హన్మకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్రీకాంత్ అన్నారు. గురువారం రోజున పట్టణ కేంద్రంలోని ఎంఈఓ కార్యాలయం ముందు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మంద శ్రీకాంత్ మాట్లాడుతూ గత ఎనిమిది సంవత్సరాల నుండి ఒకే మండలానికి ఇన్చార్జి ఎంఈఓ గా రమాదేవి కొనసాగుతున్నారని, ఇప్పటివరకు ప్రైవేటు విద్యాసంస్థలపై ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. ప్రభుత్వ నియమ నిబంధనలు పాటించకుండా పరకాల పట్టణ కేంద్రంలో తదితర ప్రైవేట్ కార్పొరేటు పాఠశాలలు నడుస్తున్న కూడా చూసి చూడనట్టు పోతున్నారన్నారు.ఎంఈఓను వెంటనే సస్పెండ్ చేసి పరకాల మండల కేంద్రానికి రెగ్యులర్ ఎంఈఓ ను నియమించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి బిరెడ్డి జశ్వంత్, జిల్లా కమిటీ సభ్యులు చెన్నూరి సాయికుమార్, సాయి తేజ, గణేష్, శశాంక్, సందీప్, అజయ్, ప్రదీప్, రాజ్ కుమార్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# బాల్య స్నేహితురాలు ఉమారాణి కుటుంబానికి 5000

### ఆర్థిక సహాయం అందించిన స్నేహితులు



**రాయపర్తి జూలై 10 ప్రజా జ్యోతి:**
రాయపర్తి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1997బి 98 సంవత్సరంలో పదవ తరగతి (ఎస్ ఎస్ స్సి) బ్యాచ్ చదువుకున్న బాల్యమిత్రులు తమ తోటి బాల్య మిత్రురాలుఎనగందుల ఉమారాణి వాళ్ళ నాన్న ఎనగందుల ఉప్పలయ్య ఇటీవల అనారోగ్యంతో స్వర్గస్తులైనారు. అట్టి విషయం తెలిసి ఉమారాణి క్లాస్మేట్స్ 5000 రూపాయలఆర్థిక సహాయం చేసి అండగా నిలిచారు.

# గౌరవెల్లి భూ నిర్వాసితులతో ముఖాముఖి చర్చ



**భీమదేవరపల్లి, జూలై 10 (ప్రజా జ్యోతి):**
గౌరవెల్లి భూనిర్వాసులతో ముఖాముఖి చర్చ నిర్వహించిన హనుమకొండ ఆర్డిఓ రమేష్ రాథోడ్ . గురువారం మండలంలోని తహశీల్దార్ కార్యాలయం నందు గౌరవెల్లి ప్రాజెక్ట్ కెనాల్ కు సంబంధించి అవార్డు ఎంక్వయిరీ సమావేశము రెవెన్యూ డివిజనల్ అధికారి హనుమకొండ రమేష్ రాథోడ్,అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి వంగర, ముల్కనూర్, ముస్తఫా పూర్, ముత్తారం, కొత్తకొండ, మల్లారం ,గట్ల నర్సింగాపూర్ కు సంబంధించిన భూనిర్వాసితులు(రైతులు) గ్రామ సభకు హాజరైనారు.ఈ కార్యక్రమంలో మండల తహశీల్దార్ బి రాజేష్, ఇరిగేషన్ డి ఈ చైతన్య, ఏఈ ఈ మహేందర్,ఆర్డిఓ కార్యాలయం సిబ్బంది , తహశీల్దార్ కార్యాలయ సిబ్బంది, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ ఉమా మహేశ్వర సేవ సమితి ఆధ్వర్యంలో ధర్మారావుపేట శివాలయంలో గురుపౌర్ణమి వేడుకలు.



**గణపురం ప్రజాజ్యోతి జూలై 10:**
గురుపౌర్ణమి పర్వదిన సందర్భంగా గణపురం మండలలోని ధర్మారావుపేట శివాలయంలొ గణపతి సూర్యభగవానుడు ఆంజనేయ సహిత శ్రీ ఉమా మహేశ్వర స్వామి దేవత మూర్తులకు అభిషేక అర్చన దూప దీప నైవేద్యలతో కన్నుల పండుగగా భక్త జనుల మధ్య కొలహాలంగా అత్యంత వైభోపేతంగా పుష్ప ఫల పూజాది కార్యక్రమాలు ఆలయ పూజారి లంక కిషన్ శర్మ జరిపించారు. సాయంకాలం భజన సంకీర్తనలతో పాటు గురుపౌర్ణమి విశిష్టత గురువుల ప్రాముఖ్యత గురువుల పట్ల ఎలా నడుచుకోవాలి కొంత సమయం ఉపన్యాసం తధానంతరం వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలు ఇచ్చి ఆశీర్వాచినం చేసి హారతితో అర్చకులు సంపూర్ణత చేసారని శ్రీ ఉమా మహేశ్వర సేవ సమితి అధ్యక్షులు ఆకుల సుభాష్ ముదిరాజ్ తెలిపారు.. ఈ కార్యక్రమంలొ సేవ సమితి సభ్యులు పెద్దలు మహిళలు పిల్లలు పాల్గొన్నారని తెలిపారు..

# పురపాలక సంఘం కార్యాలయంలో ఇందిరా మహిళా శక్తి సంబరాలు





**పరకాల జూలై 10 (ప్రజా జ్యోతి) :**
పరకాల పురపాలక సంఘం 100 రోజుల కార్యాచరణ కార్యక్రమంలో భాగంగా గురువారం పురపాలక సంఘం కార్యాలయ సమావేశ మందిరంలో హనుమకొండ జిల్లా కళాజాత బృందం చే ఇందిరా మహిళా శక్తి సంబరాలు సాంస్కృతిక కార్యక్రమాలచే ఆటపాటలతో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సుష్మ మండల అభివృద్ధి అధికారి పెద్ద ఆంజనేయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు పెద్దపీటవేస్తూ మహిళల నైపుణ్యానికి అనుగుణంగా బ్యాంకు రుణాలు అందజేస్తూ మహిళలను కోటీశ్వరులుగా చేయాలనే లక్ష్యంగా పరకాల పట్టణంలో 100 యూనిట్ల బ్యాంకు రుణాలు అందజేయడం జరిగిందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం హనుమకొండ జిల్లా కళా జాత బృందం ప్రభుత్వ లక్ష్యాలను వివరిస్తూ ఆటపాటలతో ఇందిరా మహిళా శక్తి సంబరాలు నిర్వహించడం జరుగుతున్నదని తెలియజేశారు. నాటి మహిళలే నేటి తరానికి కోటీశ్వరులు అవుతారని తెలియజేశారు. మహిళలకు అందజేస్తున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలు పై మహిళలకు ఎప్పటికప్పుడు వివరించాలి అని అన్నారు ఈ కార్యక్రమంలో ఆర్వో రఘు. ఏడిఎంసి సతీష్ .మున్సిపల్ కార్యాలయ సిబ్బంది వార్డ్ ఆఫీసర్స్ కళాజాత బృందం. మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# కాజీపేట ఆర్ఓబి పనులను పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**





**హనుమకొండ జిల్లా ప్రతినిధి: జూలై 10,(ప్రజా జ్యోతి):**
కాజీపేట ఆర్ఓబి నిర్మాణ పనులను త్వరగా పూర్తిచేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అధికారులను ఆదేశించారు.

గురువారం కాజీపేట ఫాతిమా నగర్ సమీపంలో కొనసాగుతున్న ఆర్ఓబి నిర్మాణ పనుల పురోగతిని అధికారుల తో కలిసి జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఇప్పటివరకు పూర్తయిన ఆర్ఓబి నిర్మాణ పనులను, ఇంకా పూర్తి చేయాల్సిన పనులను గురించి ఆర్ అండ్ బి శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సురేష్ బాబును కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. 72 మీటర్ల బోర్ట్రింగ్ గడ్డర్స్ ఒకవైపు పూర్తయిందని, మరొకవైపు పనులు పురోగతిలో ఉన్నాయని ఈఈ సురేష్ బాబు కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ ఆర్ఓబి పనులను మరింత వేగవంతం చేయాలన్నారు. ఆర్ఓబి నిర్మాణ పనులు పూర్తయ్యే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. కలెక్టర్ వెంట హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, కాజీపేట తహసీల్దార్ భావు సింగ్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి పనుల సమీక్ష సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే సంజయ్ కుమార్

**జగిత్యాల పట్టణంలో 140 కోట్లతో అభివృద్ధి చేయనున్న పనులపై సమీక్ష**

**ప్రజా ధనాన్ని వృధా కాకుండా చూడాలి**

**జగిత్యాల టౌన్,జూలై 10, (ప్రజాజ్యోతి):**
జగిత్యాల పట్టణ పురపాలక సంఘంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ బిఎస్ లత ఆధ్వర్యంలో నిర్వహించిన సమీక్ష సమావేశం లో ముఖ్య అతిథిగా హాజరై జగిత్యాల పట్టణ అభివృద్ధి పనుల పై సమీక్ష చేసిన జగిత్యాలశాసనసభ్యులు డాసంజయ్‌కుమార్. ఎమ్మెల్యేసమీక్షసమావేశంలోసూచించినఅంశాలు. జగిత్యాల పట్టణంలో 140 కోట్లతో అభివృద్ధి చేయనున్న పనులపై సమీక్ష నిర్వహించారు.జగిత్యాల పట్టణానికి మంజూరైన 50 కోట్లు విలీన ప్రాంతాలకు మంజూరు ఆయన 20 కోట్లు, ఇన్ఫ్రాస్ట్రక్చర్, వాటర్ కు మంజూరైన 32 కోట్లు,అమృత్ స్కీమ్ 38 కోట్లు,జనరల్ ఫండ్,15వ ఫైనాన్స్, ఎల్ఆర్ఎస్, స్టాంప్ డ్యూటీ ఇతర నిధులు తో చేపట్టాల్సిన పనులపై చర్చించారు.అర్బన్ హౌసింగ్ కాలని డబల్ బెడ్ రూం,ఇందిరమ్మ కాలనీలో చేపట్టాల్సిన మౌలిక సదుపాయాలు,కరెంట్ పోల్స్,ట్రాన్స్ ఫార్మర్,వీధి దీపాలు ఏర్పాటు అంచనాలు రూపొందించడం. పట్టణంలో నూతనంగా మంజూరైన రోడ్ల విషయం లో డ్రైనేజీ,పైప్ లైన్ ల విషయం లో ముందస్తు చర్యలు తీసుకోవాలని,రోడ్డు వేసిన తర్వాతా మళ్ళీ తవ్వడం వంటివి పునరావృతం కాకుండా చూడాలి.ప్రజా ధనాన్ని వృధా కాకుండా చూడాలి.వర్షా కాలం దృష్ట్యా పట్టణంలో దోమల నివారణ చర్యలు,ఫ్యాగింగ్,ఆయిల్ బాల్స్,గుంతలు పూడ్చడం చేయాలి.పట్టణ పరిశుభ్రత పై ప్రత్యేక దృష్టి సారించాలని,తడి పొడి చెత్త సేకరణ పై అర్ పి లతో కలిసి వార్డు అధికారులు అవగాహన,కర పత్రాల పంపిణీ చేయటం చేయాలి. రెవెన్యూ ,శానిటరీ విభాగం చిత్త శుద్ధి తో పనిచేయాలి.రెవెన్యూ విభాగం లో అవసరమైతే వార్డు ఆఫీసర్ లను వాడుకోవాలి.వార్డు ఆఫీసర్ లు ఉండడానికి ఒక కార్యాలయం అవసరం ఆ విధంగా చర్యలు తీసుకోవాలి.పట్టణంలో జరుగుతున్న,వాయిదా పడిన పనుల విషయంలో నిరంతర పర్యవేక్షణ ఉండాలి.మహిళా సంఘాల బలోపేతానికి ప్రభుత్వం కృషి చేస్తుంది.నూతన నిర్మాణాల విషయం లో లేవుట్,చట్ట బద్ద అనుమతి తోనే నిర్మాణాలు చేపట్టాలని,వార్డుఅధికారినిరంతరపర్యవేక్షణఉండాలని,సమస్యను ఉన్నతఅధికారుల దృష్టికి తీసుకెళ్లాలి అన్నారు.

# ఐదుగురు పేకాటరాయుళ్ల అరెస్ట్..




**హనుమకొండ జిల్లా ప్రతినిధి జూలై 10 (ప్రజా జ్యోతి) :**
హనుమకొండ జిల్లామడికొండ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న అయోధ్య పురం రైల్వే గేట్ వద్ద ఉన్న ఎంఎన్ఆర్ నగర్ నందు ఉన్న ఐదుగురు వ్యక్తులు పేకాట ఆడుతున్నారని నమ్మదగిన సమాచారం మేరకు వెంటనే మడికొండ ఇన్స్పెక్టర్ పుల్యాల కిషన్ ఆధ్వర్యంలో మెరుపు దాడులు నిర్వహించగా అక్కడ 5గురు వ్యక్తులు పేకాట ఆడుతు పట్టుబడినారు. వారి వద్ద నుండి 72,500/- రూపాయలు స్వాధీన పరుచుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. నిందితులను పట్టుకోవడం లో ప్రతిభ కనబరచిన మడికొండ పోలీస్ ఇన్స్పెక్టర్ మరియు అతని సిబ్బందిని ఉన్నతాధికారులు అభినందించారు.

## జంగమ సంఘం జిల్లా అధ్యక్షుడిగా శివశంకర్



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,,(ప్రజాజ్యోతి) జూలై10:**
వీరశైవ జంగమ సమాజం పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడిగా మాణిక్యం శివశంకర్ఏకగ్రీవంగాఎన్నికయ్యారు.గురువారం,శ్రీసీతారామాంజనేయస్వామి దేవాలయంలో జరిగిన సమావేశంలో ఎన్నిక జరిగింది. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు శివశంకర్ మాట్లాడుతూ, తెలంగాణా రాష్ట్రంలో అతితక్కువ జనాభా కలిగిన సామాజిక వర్గాల్లో జంగమ సమాజం ఉందని, దీనివలన రాజకీయంగా, ఆర్థికంగా, వ్యాపార, ఉపాధిపరంగా అవకాశాలు తక్కువగా దక్కుతున్నాయన్నారు. ఈ పరిస్థితి నుండి బయటపడి రాజకీయాలను శాసించి, ప్రభుత్వాల ద్వారా అభివృద్ధి ఫలాలను పొందేలా ఎదుగుతామని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం పూర్తిస్థాయి కమిటీని ప్రకటించారు. జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఉద్దండ నవీన్ కుమార్, కోశాధికారిగా పర్వతగిరి గురుమూర్తి, ఉపాధ్యక్షులుగా పొట్యాల శంకర్, ప్రచార కార్యదర్శిగా పత్తి పవన్, గౌరవాధ్యక్షులుగా భద్రన్న, కార్యవర్గ సభ్యులుగా శరత్, ప్రశాంత్ రాజు, ఉద్దండ రమేష్ కుమార్, మాణిక్యం సుధాకర్, శ్యాం భరత్, మునుగోటి పెంటయ్య, రాజేష్, నియమితులయ్యారు.

## జనాధరణ చూసి ఓర్వలేకనే ఆరోపణలు

**ఏయంసి వైస్ చైర్మన్ గడ్డం జీవన్ రెడ్డి**

**కొడిమ్యాల,జూలై 10,(ప్రజాజ్యోతి)::**
ప్రజల్లో తనకు పెరుగుతున్న ఆదరణ చూసి ఓర్వలేకనే బీఆర్ఎస్ నాయకులు అనవసర ఆరోపణలు చేస్తున్నారని ఏయంసి వైస్ చైర్మన్ గడ్డం జీవన్ రెడ్డి అన్నారు.గత కొద్ది రోజులుగా నడుస్తున్న సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు వివాదంపై గురువారం మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ లబ్ధిదారుడు నష్టపోకూడదని డబ్బులు ఇచ్చానని ప్రజా ప్రభుత్వంలో ఏఒక్క నిరుపేద కూడా నష్టపోకూడదని అన్నారు.స్థానికంగా ప్రజల్లో వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేకనే అనవసర ఆరోపణలు చేస్తున్నారని,ఇలాంటివి పునరావృతం అయితే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు.గత ప్రభుత్వంలో అవినీతికి అంతే లేకుండా దోచుకున్నారని ప్రతి పనికి కమిషన్లు తీసుకున్న రోజులు న్నాయని వాటి వివరాలు తొందర్లోనే బయటపెడతామని, మరొకసారి బురదజల్లే రాజకీయాలు చేస్తే సహించేది లేదని మండిపడ్డారు.